413) దేవగాంధారి

ప|| సదానందము సర్వేశ్వర నీ- | పదారవిందముపై భక్తి ||

చ|| నయనానందము నరులకు సురలకు | జయమగు హరి నీసాకారము |

************************************************************************



************************************************************************

నయమగుశ్రవణానందము వినినను | క్రియగలిగిననీకీర్తనము ||

చ|| చెలగి యందరికి జిహ్వానందము | పలుమరు గొనునీప్రసాదము |

నలుగడ దేహానందము బుధులకు | బలునీపాదప్రణామములు ||

చ|| ధర బరమానందము నీదాస్యము | గరిమల శ్రీవేంకటవిభుడా |

నరహరి నిత్యానందము నిను దగ- | నరవిరి జేయుసమారాధనము ||